నేటి దినపత్రిక

18వ వసంతంలోకి..

# సూర్య

www.suryaa.com

ప్రకాశం | బాపట్ల

సోమవారం 21 అక్టోబరు 2024 పేజీలు 8





## పల్లె సీమలు పరిశుభ్రంగా ఉండాలి

### వరద నీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం

### స్వగ్రామం నాయుడుపాలెంలో మంత్రి డాక్టర్ స్వామి పర్యటన

టంగుటూరు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర సాంఘిక మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ఆదివారం తన స్వగ్రామం తూర్పునాయుడు పాలెంలో పర్యటించారు. హైవే కింద బ్రిడ్జి, గ్రామంలోని వంతెనలు పరిశీలించారు. ఈ సందర్భంగా వంతెనల కింద గుర్రపు డెక్క తొలగించి, వరద నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. పల్లె సీమలు పరిశుభ్రంగా ఉండాలని, వర్షాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు చర్యలు చేపట్టాలని మంత్రి స్వామి అన్నారు.





## ప్లాంటేషన్ డ్రైవ్ నిర్వహించిన నామన



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో పచ్చదనాన్ని పెం పొందించేందుకు, అడవులను సంరక్షించేందుకు, భవిష్య త్ తరాలకు సుస్థిర వాతావరణాన్ని కల్పించేందుకు ప్రజ లు పెద్దఎత్తున మొక్కలు నాటాలని పిలుపునిస్తూ అధిక వర్షాలు నమోదు అవుతున్న తరుణంలో బాపట్ల పట్టణం లోని త్రవ్వ కాలువ వెంబడి బాపట్ల జనసేన పార్టీ సమ న్వయకర్త నామన వెంకట శివన్నారాయణవ ఓన మహో త్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాట డం జరి గింది. ఈ కార్యక్రమానికి జనసేన నాయ కులు కె ఆర్ కె నాయుడు, గౌతమ్ నాయుడు, కొక్కి రాల రాజేంద్ర, చల్లా శ్రీనివాసరావు, కే రమణ, కే నవిత, ఆర్ ఏ ప్రసన్న లక్ష్మి, జన సైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే ఎన్‌డిఏ లక్ష్యం



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని చిలకచర్ల గ్రామంలో సిసి రోడ్లకు తెలుగుదేశం కూటమి నాయ కులు, తెలుగుదేశం మండల కన్వీనర్ ఏరువా మల్లిఖా ర్జున రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందే విధం గా కూటమి ప్రభుత్వం రూ.10లక్షల వ్యయంతో నిర్మించ నున్న సిసి రోడ్లకు శంకుస్థాపన, అభివృద్ధి పనులు ప్రారం భించారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్టు సుధాకర్ రెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు చంటి, టిడిపి నాయకులు కేతావత్ బాలు నాయక్, రాము నాయక్, బోధం రమణారెడ్డి, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: స్థానిక పోలీస్ స్టేషన్లో ఎర్రగొ ండపాలెం సిఐ. ప్రభాకర్ రావు మాట్లాడుతూ ప్రజాశాం తికి విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. రౌడీ షీటర్లకు హెచ్చరికలు జారీ చేశారు. రౌడీ షీటర్లకు ఆది వారం కౌన్సెలింగ్ నిర్వహించారు. రౌడీషీటర్లు నేరా లకు పాల్పడినా, ప్రోత్సహించినా కఠిన చర్యలు తీసుకుం టా మని, అసాంఘీక కార్యకలాపాలు కొనసాగించేవారిపై గట్టి నిఘా ఉంటుందని కౌన్సెలింగ్ చేశారు. సత్ప్రవర్తన కలిగిన వారిపై రౌడీషీట్లను తొల గించడానికి ఉన్నతాధి కారులకు నివేదిస్తామని వెల్లడించారు. సీఐ ప్రభాకర్ రావు, వి.మహేష్ ఆధ్వర్యంలో పెద్ద దోర్నాల పోలీస్ స్టేష న్లో ఆదివారం రౌడీషీటర్లకు కౌన్సె లింగ్ నిర్వహించారు.

## రేగులచెలక రెవెన్యూలో ఎంజాయ్మెంట్ సర్వే : తహశీల్దార్

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని రేగులచెలక రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 224కు సంబంధించి ఎం జాయ్మెంట్ సర్వే నిర్వహించడం జరుగుతుందని మండల తహశీల్దార్ డి.మంజునాథరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ సర్వేనెంబర్ 224లో సుమారు 68ఎకరాల భూమి బెంగుళూరు కడప విజయవాడ(బికెవి) గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ ప్రెస్ జాతీయ రహ దారిలో పోతున్నందున అర్హులైన రైతులకు భూమి నష్టప రిహారం అందించడానికి ఈనెల 21వతేది సోమవారం నుండి వారంరోజుల లోపల రైతులు భూమికి సంబంధించి గట్లువగైరాలు చూపించి భూమి యాజమాన్య సంభదిత పత్రాలు రెవెన్యూవారికి అందజేయాలని పరిశీలించి అర్హులైన రైతులకు నష్టపరి హారం మంజూ రుకు ఉన్నతాధికారులకు నివేదిక అందజే స్తామని, 224 సర్వేనె ంబరులో భూములు ఉన్న రైతు లు సహకరించాలని ప్రకటనలో తెలిపారు.

# మర్రి మాలద్రి రావు తొలి పంట కవిత ఆవిష్కరణ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: సాహిత్యం సమాజ విలువలు పెంపొందిస్తుంది ప్రతి హృదయంలో సాహిత్యం వెల్లి విరి యాలని ఆచార్య ఎన్ జి రంగ అగ్రికల్చరల్ యూని వర్సిటీ విశ్రాంత అసోసియేట్ డీన్ దర్శి విష్ణు శంకర్ రావు అన్నారు. ఆదివారం బావపూరి సీనియర్ సిటిజన్స్ కార్యాల యంలో సాహితీ భారతీ ఆధ్వర్యంలో మర్రి మాలాద్రిరావు రచించిన తొలి పంట కవిత సంపుటి ఆవిష్కరణ సభకు అధ్యక్షత వహించి ప్రసంగించిన విష్ణు శంకర్రావు రచయిత మాలాద్రి రావు సాహిత్య సేవలు వివరించారు. ప్రధాన అతిధిగా విచ్చే సిన విశ్రాంతి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కట్ట వినయ్ కుమార్ ఆధునిక సాహిత్యం విలువలకు భాష ఉండాల్సిన గౌరవాన్ని వివరించారు. వర్ధమాన రచయిత సాహితీ భారతి సభ్యులు వెంకు సనాతన సభకు స్వాగతం పలికారు. సాహితీ భారతీ అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ నివేదిక సమర్పించారు. సాహితీ భారతి కోశాధికారి ఆదం షఫీ సభా కార్యక్రమాన్ని నిర్వహించారు. చరిత్ర పరిశో ధకులు, ఎన్టీఆర్ అవార్డు గ్రహీత, బాపట్ల, రేపల్లె రంగస్థల పుస్తక రచ యిత మన్నే శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్మిక,కర్షక, కష్టజీవుల శ్రమను రచయిత మాలాద్రి రావు తన తొలి పంట కవితా సంపుటిలో వివరించారని పేర్కొ న్నారు. సీనియర్ సిటిజన్ అధ్యక్షులు కె. శ్రీ హరి రావు, విశ్రాంత అధ్యాప కులు జీవి సుబ్రహ్మణ్యం, కామరాజు కాళిదాసు, రచయిత ఎం.ఎల్. వి. ప్రసాదు,సాహితీ భారతి సహాయ కార్యదర్శి బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి, నరసరాజు, వై నాగేశ్వరరావు, ఎన్టీఆర్ కళాపరిషత్ అధ్యక్షులు పి. సుబ్బారావు, బందా బాబు, కె భద్రయ్య, పి. విజయ సారథి తదితరులు పాల్గొన్నారు. తొలి పంట కవిత సంపుటి ని గురించి మస్తాన్ వలి వినిపించిన కవిత సబికులను రంజింప చేసింది. మర్రి మాలాద్రి రావు వందన సమర్పణ చేశారు.

# కూచినపూడి ప్రధాన కూడలిలో విద్యుత్ దీపాలకు: ఇమ్మడిశెట్టి కృషి



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మండలంలోని కూచినపూడి గ్రామంలో లో గత కొన్ని సంవత్సరాల నుండి రాత్రి వేళల్లో పంచాయితీ విద్యుత్ దీపాలు వెలగాక ప్రజలు ఇబ్బం దులకు గురి అవుతున్నారు. కూచినపూడి ప్రధాన కూడలికి పుల్ల మెరక, కొత్త కూచినపూడి, గరువుపాలెం, బొర్రవారి పాలెం, కట, తదితర గ్రామాల నుండి వందల సంఖ్యలో ప్రతినిత్యం దేవాలయాలు, పాఠశాలలు, నిత్యవసర సరు కులు కోసం మరియు ఇతర ప్రాంతాలకు వెళ్లాలంటే బస్సు లు, ఆటోల కోసం గ్రామ ప్రజలు వస్తూపోతూ ఉంటారు. ఈ క్రమంలో ఉదయం నుండి సాయంత్రం 10 గంటల వరకు ప్రజలతో రద్దీ గా ఉండే ఈ సెంటర్ లో రాత్రివేళ వీధి దీపాలు వెలగక పోవటం ఆశ్చర్యానికి గురివిస్తుంది. ఒక ప్రక్క కుక్కల సైర్య విహారం మరో ప్రక్క బైకుల దొంగత నాలు తో ప్రజలు భయభ్రాంతులకు గురి చెందుతున్నారు. ఈ క్రమంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మరియు శివప్రసాద్ సారథ్యంలో అదే గ్రామా నికి చెం దిన టిడిపి నాయకుడు ఇమ్మడిశెట్టి శ్రీనివాసరావు యూత్ ఆధ్వ ర్యంలో తన సొంత నిధులతో ఎల్ఈడి విద్యుత్ దీపా లు కొనుగోలు చేసి గ్రామ ప్రధాన కూడలిలో నిర్మించడంతో ఆ గ్రామమంతా విద్యుత్ కాంతులతో వెదజ ల్లుతుంది. ఈ కార్యక్రమంలో ఇమ్మడశెట్టి శ్రీనివాసరావు యూత్ తో పాటు తెలుగుదేశం నాయకులు మరియు కూచినపూడి గ్రామ పార్టీ అధ్యక్షుడు కేసన్న ఎల్లారయ్యా పాల్గొన్నారు.

# శంకరన్ స్మారక సదస్సు కరపత్రాలు విడుదల




బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: అక్టోబరు 22 న ఎస్. ఆర్. శంకరన్ జయంతిని పురష్కరించుకొని ఉదయం హోటల్ గౌతమ్ లో ప్రజాస్వామ్యం సుపరిపాలన అనే అంశం మీద సెమినార్ జరుగనున్నది. ఎస్.ఆర్.శంకరన్ తో కలిసి పని చేసిన, ఆయనతో అనుబంధమున్న, ఆయన అడుగు జాడ లలో సమాజానికి సేవలు అందిస్తున్న విశ్రాంత ఐ.ఎ.ఎస్. అధికారులు ప్రజాస్వామ్యం విజయవంతం కావటానికి సుపరిపాలన ఏవిధంగా ఉండాలో తెల్పుతూ తమ ఆలో చనలను ఆవిష్కరిస్తారు అని తెలియజేశారు.

సెమినార్‌లో పాల్గొంటున్న రిసోర్స్ పర్సన్స్ :

1). ప్రొఫెసర్ కె. హరగోపాల్, హైదారబాద్ సెంట్రల్ యూనివర్సిటీ మాజీ ఇన్‌చార్జ్ వైస్‌చాన్సలర్

2). ఎస్.చక్రవర్తి (రిటైర్డ్) భారత ప్రభుత్వ మాజీ కార్యదర్శి

3). ఎన్. రమేష్ కుమార్ (రిటైర్డ్) డైరెక్టర్ జనరల్, అడ్మి నిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్

4).ఆర్.సుబ్రమణ్యం.(రిటైర్డ్) మాజీ కార్యదర్శి, హెచ్.ఆర్.డి. భారత ప్రభుత్వం 5). డి. చక్రపాణి.(రిటైర్డ్) మాజీ డైరెక్టర్ జనరల్, ఎ.పి.హెచ్.ఆర్.డి.ఐ, బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ప్రారంభించే ఈ సెమినార్ అనంతరం జరిగే చర్చా గోష్ఠిలో సైతం ప్రజలందరూ పాల్గొని కార్యక్రమా న్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సదస్సు ఎస్ ఆర్ శంకరన్ మెమోరియల్ ట్రస్ట్, పౌర సమాఖ్య ఆధ్వర్యం లో జరుగుతుంది. సదస్సు కరపత్రాలు విడుదల చేసిన వారి లో పౌర సమాఖ్య నాయకులు డాక్టర్ కె విజయకుమా ర్, డాక్టర్ బి శరత్ బోస్, కరణం రవీంద్ర, శంకరన్ ట్రస్ట్ నాయ కులు డాక్టర్ పి.సి.సాయిబాబు, జి. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# డీఆర్‌యుసీసీ మెంబర్‌గా ఆర్.కె.జి నరసింహం నియామకం



మార్కాపురం, మేజర్‌న్యూస్: గుంటూరు డివిజనల్ రైల్వే యూజర్స్ కమిటీ(డిఆర్‌యుసిసి)మెంబర్‌గా ఆర్‌కెజి నరసిం హం నియమితులయ్యారు. ఈ మేరకు డివిజనల్ రైల్వే మేనే జర్ రామకృష్ణ నుండి ఆదివారం ఆయన అధికారికంగా ఉత్త ర్వులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆర్కేజి మా ట్లాడుతూ కేంద్ర రైల్వే శాఖ దేశంలో కొన్ని ప్రాంతాలను అమృత భారత్ పథకం కింద ఎంపిక చేసిందని, అందులో మార్కాపూర్ రైల్వే స్టేషన్ కూడా వుందని అన్నారు. మార్కా పూర్ రైల్వే స్టేషన్ కు దేశములోనే ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలం కేవలం 80 కిలోమీటర్ల దూరం ఉండడంతో ఈ రైల్వే స్టేషన్‌ను పర్యాటక ప్రాంతంగా గుర్తిస్తూ కేంద్ర రైల్వే శాఖ ఆదేశాలు దారి చేసిందని ఆయన తెలిపారు. మార్కాపు రం రైల్వే స్టేషన్ మీ దుగా కొత్త రైళ్ల కో సం ప్రతిపాదనలు రైల్వే శాఖకు పంపడం జరిగిందని అన్నారు. గుంటూరు రైల్వే డివిజనల్ మేనేజర్ రామకృష్ణ, ఉన్నతా ధికారులకు ధన్యవా దాలు తెలిపారు. ఆర్కేజికి పలువురు అభినందనలు తెలిపా రు. డిఆర్‌యుసిసి నెంబర్‌గా 4వ సారి నియమి తులైన ఆర్‌కెజి నరసింహంకు పలు రాజకీయ పార్టీల, ప్రజా సం ఘాల ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

# పంట కాలంలో రెండు సార్లు పిచికారి చేసుకోవాలి



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఈ పంట కాలంలో రెండు సార్లు పిచికారి చేసుకున్నట్లయితే పురుగులు, తెగులు నివారణ కోసం ఎంతో గాను ఉపయోగపడుతుందని మండల వ్యవ సాయ శాఖ అధికారి డి.యుగంధర్ రెడ్డి తెలిపారు. ఆది వా రం జరుగుమల్లిలో గ్రామం రైతు సాధికార సంస్థ ఆంధ్రప్ర దేశ్ కమ్యూనిటీ నేషనల్ పార్లింగ్ వారి ఆధ్వర్యంలో గ్రామ ంలో 200లీ దశ పర్రి రసాయ ప్రకృతి వ్యవసాయ విభాగంపై కార్యక్రమం చేపట్టారు. వ్యవసాయ యూనిట్ ఇంచార్జ్ పెది రాజు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ధనలక్ష్మి, శ్రీలక్ష్మి, రాజ్య లక్ష్మి, బ్రహ్మయ్య, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఒలీమాలో ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలో ని ముండ్లపాడు గ్రామంలో షేక్ పెద్ద మాబు కుమారుడు మహబూబ్ పీరా వలిమా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి పాల్గొని నూతన వధూవరులకు శుభాకా ంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమం లో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



పుల్లలచెరువు, మేజ ర్‌న్యూస్: జిల్లాలో చెడ్డి గ్యాంగ్ కదలికలు ఉన్న నేపథ్యంలో పుల్లల చెరువు మండల ప్రజ లందరూ మెలకు వతో అప్రమత్తంగా ఉండాలని పుల్లలచెరువు ఎస్సై యల్.స ంపత్ కుమార్ తెలిపారు. అనుమాని తులు ఎవరైనా కనిపిస్తే వెం టనే పోలీస్‌లకు సమాచారం ఇవ్వాలని ఎస్సై సంపత్ కుమార్ కోరారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో మండల ప్రజలందరూ అప్ర మత్తంగా ఉండాలని ఎస్సై తెలిపారు.

## వివాహ వేడుకలో ఎరీక్షన్ బాబు



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండలం లోని ముటుకుల గ్రామంలో మల్లెల వారి వివాహ మహోత్సవంలో యర్రగొ ండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కూటమి నాయకు లు పాల్గొన్నారు.

## పల్లె పండుగతో గ్రామాభివృద్ధికి బాటలు



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: మండలం లోని బొమ్మలాపురం గ్రామంలో సిసి రోడ్ల పనులకు తెలుగుదేశం పార్టీ నాయకులు అమ్మిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, గాలి తాతిరెడ్డి, చిట్టి శివారెడ్డి అధికా రులు, కూటమి నేతలతో కలసి శంఖు స్థాపన చేశారు. ఈసందర్భంగా ముం దుగా నాయకులు. గ్రామంలో రూ.10 లక్షల ఉపాధి హామీ నిధులతో గ్రామం లో సీసీ రోడ్ల, నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అమ్మిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పండగ వాతావరణంలో పల్లె పండగ కార్యక్రమం ఎంతో ఘనంగా జరుగు తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు సచివాలయం సిబ్బంది గంజి సుబ్బారెడ్డి, అమ్మిరెడ్డి రమణారెడ్డి, గాలి ప్రతాపరెడ్డి, అమ్మిరెడ్డి పెద్ద లక్ష్మిరె డ్డి, డీలర్ దీవెనయ్య, బోయపల్లి వెంక య్య, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



సూర్య
18వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అక్షర సత్యాలతో, అభ్యుదయ భావాలతో,
దినదిన ప్రవర్ధమానంగా అభివృద్ధివైపు
అడుగులు వేస్తున్న నిత్యాన్వేషి
నేటిదినపత్రిక సూర్య తెలుగు దినపత్రిక
18వ వార్షికోత్సవం సందర్భంగా
యాజమాన్యానికి, సిబ్బందికి
శుభాభినందనలు...
డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి గారు
శాసనసభ్యులు, కనిగిరి
షేక్ నాయబ్ రసూల్ (బడే)
కోవిలంపాడు పంచాయితీ ప్రముఖులు, చంద్రపూర్, మహారాష్ట్ర




స్వదేశాగమన శుభాకాంక్షలు
అమెరికా పర్యటన ముగించుకొని
నేడు స్వగ్రామానికి విచ్చేయుచున్న మా మిత్రులు
శ్రీ గట్టినేని అయ్యన్న
శ్రీమతి అంజమ్మ గార్లకు
మా హృదయపూర్వక
స్వాగతం - సుస్వాగతం
మీ...
మిత్ర బృందం - పెద్దకొత్తపల్లి



# KADIRI BABURAO COLLEGE OF AGRICULTURE & HORTICULTURE

(Affiliated to ANGRAU & Dr. YSRHU) K.V.Narasaiah, Lakshmamma Nagar,
C.S.PURAM. Pin. 523112, PRAKASAM Dt.
Cell : 93815 53579, 63041 28028, 72888 49999
kbragcollege@gmail.com kbrhorticollege@gmail.com







## సూర్య దినపత్రికకు 18వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

అక్షర సత్యాలతో, అభ్యుదయ భావాలతో,
దినదిన ప్రవర్ధమానంగా అభివృద్ధివైపు
అడుగులు వేస్తున్న నిత్యాన్వేషి,
**నేటిదినపత్రిక సూర్య**
18వ వార్షికోత్సవం సందర్భంగా
యాజమాన్యానికి, సిబ్బందికి,
జర్నలిస్టు మిత్రులకు శుభాభినందనలు...



**శ్రీ కదిరి బాబురావు**
వ్యవస్థాపకులు







## మానవత్వం చాటుకున్న నూర్ బాషా సంఘం నాయకుడు



కంభం, మేజర్‌న్యూస్: గత కొంత కాలం నుండి వికలాంగుల ఫించన్ రాక, కుటుంబ పోషణ జరగక, నిండు గర్భిణీని ఆదుకోండి అనే కథనానికి నూర్ బాషా సంఘం స్పందించింది. ప్రకాశం జిల్లా కంభం మండలం నూరు బాషా సంఘం అధ్యక్షుడు డి.ఖాదర్ వలీ(చమన్) మానవత్వంతో కంభం పట్టణంలో నిరు పేద వికలాంగు వసర ఎస్‌డి భాను బేగం ఇంటికి వెళ్ళి 2 నెలల నిత్యా వసర సరకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్‌డి భాను బి బేగం మాట్లాడుతూ కష్టకాలంలో తమ కష్టాలు, అవసరాలు తెలుసుకుని తమ ఇంటి వద్దకే వచ్చి నిత్యా వసర సరుకులను సరఫరా అందించినందుకు దాతలకు కృతజ్ఞతలు తెలపడం జరిగింది. డి.ఖాదర్ మాట్లాడు తూ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఫించన్ పంపిణీ ఫించన్ వచ్చేలా చర్యలు తీసుకుం టామని తెలిపారు. డి.జిలాని, ఖాదర్ హుస్సే న్, ఎంపీటీసీ, హబీబుల్లా, అలీషా, న్యామతుల్లా, ఫయా జ్ పాల్గొన్నారు.

## శ్రీనివాస రెడ్డికి అబ్దుల్ కలాం అవార్డు ప్రదానం




పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండలంలోని ముటుకుల గ్రామంలోని సిద్ధార్థ హైస్కూల్ డైరెక్టర్ మానుకొండ శ్రీనివాస రెడ్డికి అబ్దుల్ కలాం నేషనల్ ప్రతిభా అవార్డును ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణ రావు అందజేశారు. ఇంటర్నేషనల్ టీచర్స్ డే సందర్భంగా అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని ఆదివారం నాగార్జున యూనివర్సిటీలో జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డును ఆయన అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనకబడి ఏరియాలో పేద విద్యార్థులకు ఉన్నతస్థాయి విద్యను అందించినందుకు నన్ను గుర్తించి ఈ అవార్డును అందించినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ అవార్డును అందుకునందుకు గర్వంగా ఉందని ఆయన అన్నారు. ఈ అవార్డు వలన నా బాధ్యత ఇంకా పెరిగిందని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది, బంధుమిత్రులు ఆయనకు అభినందనలు తెలిపారు.

## సర్పంచ్ అనిల్ రెడ్డి మృతి



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని బద్దిపూడి పంచాయితీ సర్పంచ్ కూనం అనిల్ రెడ్డి ఆదివారం మృతి చెందారు. హైదరాబాదులో కొద్దిరోజులుగా అనారోగ్యంతో చికిత్స పొంది తూ ఆసుపత్రిలోనే తుది శ్వాస విడిచారు. రాత్రికి ఆయన పార్థీవ దేహం స్వగ్రామం బద్దిపూడి గ్రామానికి చేరింది. ఆయన మృతికి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

## బీజేపీ క్రియా శీలక సభ్యత్వంలో నాయకులు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పాదిలిలో జిల్లా బీజేపీ అధ్యక్షులు పీవీ శివా రెడ్డి అధ్యక్షతన జరిగిన క్రియా శీలక సభ్యత్వ నమోదు రాష్ట్ర మైనార్టీ అధ్యక్షులు షేక్ బాజీ, జిల్లా ఇన్చార్జి రవి శంకర్, రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు ఖుద్దూస్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్య క్ర మంలో గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అపిసెట్టి ఉద య్ శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామా జ నేయులు, జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ, రాష్ట్ర కిసాన్ మోర్చ కార్యవర్గ సభ్యులు పిడతల రమేష్ రెడ్డి, జిల్లా ఓబిసి మోర్చ ప్రధాన కార్యదర్శి బాదు ల్లా, గిద్దలూరు పట్టణ ఓబిసి మోర్చ అధ్యక్షులు నరసిం హులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట తప్పని ఎన్డీయే ప్రభుత్వం

బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: ఎన్నికలకు ముందు ఎన్డీయే ప్రభుత్వం చెప్పిన ప్రతీ కార్యక్రమాన్ని చేసి చూపిస్తామని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా బేస్తవారిపేట పంచాయతీ లో రూ.93 లక్షల రూపాయలతో ప్రారంభించనున్న అంతర్గత సిమెంట్ రోడ్లకు శంకుస్థాపన చేసి ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ప్రారంభించారు. రాష్ట్రంలో పాలన సాగిస్తున్నది ప్రజల ప్రభుత్వమని గత పాలనలో రాష్ట్రంలో విధ్వంసం తప్ప అభివృద్ధి ఎక్కడా జరగలేదన్నారు. అధికారంలోకి వచ్చిన ఎన్డీయే ప్రభుత్వం ప్రజలకు ఏ పాటి చిన్న సమస్య వచ్చిన వెంటనే స్పందించి ప్రజలకు అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిపి వేగినాటి ఓసూరారెడ్డి, పంచాయతీ రాజ్ డీఈ సుబ్బారెడి, ఎంపీడీఓ రంగనాయకులు, మండల తహసీల్దార్ జితేంద్ర కుమార్, మండల ఎన్ఆర్ఇజియస్ అధికారి కుమార్, స్థానిక సర్పంచ్ తండ్రి బుద్ధుల ప్రేమానంద్, మండల అధ్యక్షులు సొరెడ్డి మోహన్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు పూనూరు భూపాల్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గుంటిక నరసింహులు, పట్టణ అధ్యక్షులు దూదేకుల సైదులు, జనసేన మండల అధ్యక్షులు ముంతల మధుసూదన్ రెడ్డి, లంకా నరసింహా రావు ఉప సర్పంచ్ మట్టా రమేష్ టిడిపి క్లస్టర్ ఇంచార్జి ముప్పూరు రాము, ఎన్డీయే కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



## పల్లెల్లో అభివృద్ధి పండుగ



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: గత ప్రభుత్వ హయాంలో పల్లెల్లో అభివృద్ధి కుంటుపడిందని విమర్శిస్తూ వచ్చిన కూటమి నేతలు ఇప్పుడు తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నారు. 'పల్లె పండుగ- పంచాయతీ వారోత్సవాల' పేరుతో రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నారు.ఆదివారం పుల్లలచెరువు మండలంలోని మర్రివేముల గ్రామ పంచాయితీలో పల్లె పండుగ వారోత్సవాలు నిర్వహించారు. మర్రివేముల గ్రామంలో జరిగిన పల్లె పండుగ వారోత్సవాల్లో యర్రగొండపాలెం టీడీపీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. పల్లె పండుగలో భాగంగా ఉపాధి హామీలో పనులను చేపట్టనుంది ప్రభుత్వం. రూ.10 లక్షలతో సీసీ రోడ్లు, అలాగే వ్యవసాయ కుంటలు, పశువుల శాలలు, ఇంకుడు గుంతల నిర్మాణాల వంటి పనులు కూటమి ప్రభుత్వం చేపట్టబోతోందని ఎరిక్షన్ బాబు అన్నారు. మునుపెన్నడూ జరగని విధముగా గ్రామ పంచాయితీల అభివృద్ధి 'పల్లె పండుగ' కార్యక్రమం టార్గెట్ ఉందని ప్రభుత్వం. జరుగుతున్న పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాల్లో ఉపాధి హామీ నిధులతో ప్రగతికి అండగా గోకులాలు ప్రారంభం కానున్నాయని ఎరిక్షన్ బాబు అన్నారు. ఈ సందర్భంగా సీసీ రోడ్లకు కొబ్బరి కాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వి.వసంతరావు నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు పయ్యావుల ప్రసాద్, కాకర్ల కోటయ్య, రెంటపల్లి సుబ్బారెడ్డి, కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులపై బహిరంగ చర్చలకు సిద్ధం



సింగరాయకొండ, మేజర్‌న్యూస్: పంచాయితీలోని అభివృద్ధి పనులన్నీ తెలుగుదేశం ప్రభుత్వం పాలనలోనే జరిగాయని తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధికార ప్రతినిధి సన్నిబోయిన మాలకొండయ్య ఆదివారం ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ఆదివారం ఓ పత్రికలో వైయస్సార్సీపి మండల అధ్యక్షుడు సామంతుల రవికుమార్ రాష్ట్ర ప్రభుత్వం పల్లెల అభివృద్ధి కొరకు పల్లె పండుగ పేరుతో విడుదల చేసిన నిధులలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి, ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ బింగినపల్లికి నిధులు కేటాయించడంలో వివక్ష చూపారని రవికుమార్ విమర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. బింగినపల్లి పంచాయితీ అభివృద్ధి పనులపై బహిరంగ చర్చకు సిద్ధమని తెలు గుదేశం పార్టీ పార్లమెం ట్ అధికార ప్రతి నిధి సన్నెబోయిన మాలకొండయ్య సవాల్ విసిరారు. ప్రస్తుతం వర్షాలు కురవస్తుండడంతో చెరువులోకి నీరు చేరాయి. చెరువు తూములన్నీ పూర్తిగా దెబ్బతిన్నాయని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి, ఆంధ్రప్రదేశ్ మారీ టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ దృష్టికి తీసుకు వెళ్లడంతో వెంటనే స్పందించిన ఆయన నిధులు కేటాయించి తాత్కాలిక మరమ్మత్తులు అధికారుల ద్వారా చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో బింగినపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పూడి రోసిరెడ్డి, నాయకులు నూకసాని వెంకటేశ్వర్లు, నూకసాని శివకోటయ్య, నూకసాని సుధాకర్, నూకసాని శ్రీనివాసులు, నూకసాని రాకేష్, మాదాల రాంబాబు, అల్లడి ఏడుకొండలు, మంచు మాలకొండయ్య, బక్క రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై అజయ్ బాబుకు ఘన సత్కారం




సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: స్థానిక పోలీస్ స్టేషన్లో ఆది వారం సబ్ ఇన్స్పెక్టర్ వేజెండ్ల అజయ్ బాబును ఆటో వర్కర్స్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువతో సత్కరించారు. ఆటో వర్కర్స్ సమస్యలను ఎస్సై అజయ్ బాబుకు వారు వివరించారు. ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కే.ప్రసాద్, ఉపాధ్యక్షులు టి.మెస్సయ్య, ఎస్కె రంతుల్లా, ఆటో వర్కర్ సీనియర్ నాయకులు షరీఫు రమ ణారెడ్డి, రాఘవ, శీను, తదితరులు సబ్ ఇన్స్పెక్టర్ అజయ్ బాబును కలిసిన వారిలో ఉన్నారు.

## అకాల వర్షం.... అపార నష్టం





దర్శి, మేజర్‌న్యూస్: ఆరుగాలం కష్ట పడి పండించిన పంట చేతి కాందే సమయంలో వర్షం పాలైంది. అకాల వర్షంతో అపార నష్టం వాటిల్లింది. మండలంలో సుమారు 2500 ఎకరాలలో సజ్జ పంటను సాగు చేశారు. పంట కూడా బాగుంది. పెట్టిన ఖర్చులు చేతికి వచ్చి మిగులుతాయని రైతులు ఆశపడ్డారు. ఆశ ఆవిరి అయ్యిందని రైతులు వాపోతున్నారు. త్రిపుర సుందరిపురం, కొత్తపల్లి, ఉయ్యాల వాడ, కృష్ణ పురం కొర్లమడుగు గ్రామాలలో సజ్జ పంటను రైతులు విస్తారంగా సాగు చేశారు. మండలం మొత్తం మీద 2500 ఎకరాలలో సజ్జ పంటను రైతులు సాగు చేశారు. ఎకరానికి పది వేలు నుండి ఇరవై వేలు వరకు ఖర్చు అయ్యిందని రైతులు తెలిపారు. పంట బాగా పండి చేతి కందే సమయంను వర్షం పాలు అయ్యింది అని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేశారు. కంకి తడిచి మొలకెత్తి నది. కొంతమంది రైతులు అర పోసిన సజ్జలు కూడా రంగు మారాయి. ప్రభుత్వం స్పందించి రైతులకు నష్ట పరిహారం అందచేయాలని కోరుతున్నారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రంగు మారిన సజ్జలును కొనుగోలు చేయాలని రైతులు కోరుతు న్నారు. దీనిపై మండల వ్యవసాయ అధికారి బాలకృష్ణ నాయక్‌ను వివరణ కొరగా సజ్జ పంట పై నివేదిక తయారు చేస్తున్నామని, ఈ విషయంను పై స్థాయి అధికారులకు తెలియచేసి రైతులకు న్యాయం చేస్తామని తెలిపారు.

## పల్లె పండుగతో గ్రామాల అభివృద్ధి: నామన



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: పల్లెల అభివృద్ధి లక్ష్యంగా పల్లె పండుగ కూటమి ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు బాపట్ల జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ అన్నారు.బాపట్ల మండలం జిల్లెలమూడి గ్రామంలో నామన వెంకట శివన్నారాయణ పల్లె-పండుగ కార్యక్రమంలో సీసీ రోడ్డు నిర్మాణ శంకుస్థాపన పూజ చేసి మాట్లాడారు ప్రజలు తమపై ఉంచుకున్న నమ్మకాన్ని కొమ్ము చేయకుండా గ్రామాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఎన్ సుబ్బరాజు, కె ఆర్ కె నాయుడు, టిడిపి నాయకులు గండికోట పోతురాజు, గండికోట సుబ్బయ్య, షేక్ ఎనిషా, గ్రామస్తులు, జనసేన నాయకులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## పూజారి సత్యనారాయణ శర్మకు నివాళి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: శ్రీ మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు యం.సత్యనారాయణశర్మ ఆదివారం అకాలమరణం చెందిన విషయం తెలిసిన దేవస్థానం ఇఓ జి.నరసింహబాబు, వ్యవస్థాపక చైర్మన్ కె.చిన ఆదినారాయణ, ట్రస్టుబోర్డు మాజీచైర్మన్ పాములపాటి మాధవప్రసాద్ శీలం వారిపల్లెలో అర్చకుని నివాసానికి వెళ్లి భౌతికాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేవస్థానం తరపున మట్టిఖర్చుల కింద 25వేల రూపాయల చెక్కును అర్చకుని కుమారులకు చైర్మన్, ఇఓ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇఓ నరసింహబాబు, చైర్మన్ చినఆదినారాయణ, మాజీ చైర్మన్ మాధవప్రసాద్, కె.వెంకటరావు, దేవస్థానం సిబ్బంది ఉన్నారు.

## కానిస్టేబుల్ సుభానికి అంత్యక్రియలు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని చిన్న గుడిపాడు గ్రామానికి చెందిన దూదేకుల మాబు సుభాని తండ్రి వలి స్పెషల్ పార్టీ కానిస్టేబుల్‌గా ఒంగోలులో పనిచేస్తున్నారు. చీమకుర్తి వద్ద బైక్‌పై ప్రయాణిస్తున్న కానిస్టేబుల్ మహబూబ్ సుభాని అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు మాబు సుభాని అంత్యక్రియలకు ఎర్రగొండ పాలెం సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ రావు, పెద్ద దోర్నాల ఎస్సై వి.మహేష్ పాల్గొని పూలమాలలతో ఘన నివాళులు అర్పించారు. అనంతరం పోలీసు లాంచనాలతో అంత్యక్రియలు నిర్వహించగా పోలీసులు గౌరవంగా గాల్లో కాల్పులు జరిపారు.

## శ్రీ వీరిశెట్టి జూనియర్ కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేత

పొదిలి, మేజర్‌న్యూస్: మండలంలోని కాటూరి వారి పాలెం గ్రామానికి చెందిన 24 మంది రైతు కూలీలు చీమకుర్తి మండలం కంభంపాడు గ్రామంలోసజ్జ కోత పని ముగించుకుని ట్రాక్టర్లో తిరిగి ప్రయాణించే సమయంలో అగ్రహారం సమీపంలోని



ఒంగోలు కర్నూలు జాతీయ రహదారిపై ట్రాక్టర్ ట్రక్ బోల్తా పడింది. ఈ ప్రమాదాన్ని గమనించి పక్క పొలంలో ఉన్న కూలీలు రైతులు వెంటనే సహాయ కార్యక్రమాలు చేపట్టి కూలీలపై పడ్డ ట్రక్కును తొలగించారు. వారిలో ఎనిమిది మందికి తీవ్ర గాయాలు కాగా వారిలో కాటూరి వారి పాలెం గ్రామానికి చెందిన శ్రీ వీరిశెట్టి జూనియర్ కాలేజ్ విద్యార్థిని మన్నం స్ఫూర్తి తల్లి మన్నం పద్మకు రెండు కాళ్లు విరిగి గాయపడింది. ఈ ప్రమాదం పై స్పందించినశ్రీ వీరిశెట్టీ జూనియర్ కాలేజీ యాజమాన్యం బాధిత కుటుంబానికి సానుభూతి తెలిపి వారి కుటుంబాన్ని పరామర్శించి హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. వారి కుటుంబానికి పిల్లల చదువుల విషయంలో భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ వీరిశెట్టి జూనియర్ కళాశాల యాజమాన్యం మద్దుల శ్రీనివాసులు సెక్రెటరీ కరస్పాండెంట్ మరియు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కాటూరి పెదబాబు, డైరెక్టర్ కృష్ణంరాజు ప్రిన్సిపల్ నరసింహారావు, శ్రీను సిబ్బంది పాల్గొన్నారు.

## దేవస్థానం ప్రధానఅర్చకులు సత్యనారాయణశర్మ మృతి

సిఎస్ పురం, మేజర్‌న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీమిట్టపాలెం నారాయణ స్వామి దేవస్థానం ప్రధానఅర్చకులు మంకాల సత్యనారాయణశర్మ ఆదివారం అకాలమరణం చెందారు. నారాయణ స్వామి దేవస్థానం నందు గత 40సంవత్సరాలకు పైగా ప్రధాన అర్చకులుగా విధులు నిర్వహిస్తూ స్వామివారికి విశేష సేవలందిస్తూ దేవస్థానంనకు



వచ్చిన భక్తులను ఆప్యాయంగా పలకరించి పూజాకార్యక్రమాలు నిర్వహించేవారని అదేవిధంగా దేవస్థానంలో ప్రతిసంవత్సరం వైభవంగా నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో వాహనసేవల అలంకరణ ప్రత్యేకపూజలలో పూజారి సేవలకు పలువురు ఆనందాన్ని వ్యక్తం చేసేవారని స్వామివారికి పూజాకైంకర్యాలు ప్రత్యేకత చాటుకునేవారని అంతేకాకుండా ప్రజలకు సుపరిచితులుగా ఉంటూ దేవస్థానం అభివృద్ధికి తనవంతు సేవలు అందించిన ప్రధానఅర్చకులు సత్యనారాయణశర్మ అకాలమరణం పట్ల పలువురు దిగ్భ్రాంతి వ్యక్తంచేసి ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

## రోడ్లపై వర్షపు నీళ్ళు నిల్వ లేకుండా చర్యలు

### నగరంలో పర్యటించిన కమిషనర్ వెంకటేశ్వరరావు



ఒంగోలు, మేజర్‌న్యూస్: రోడ్లపై వర్షపు నీళ్ళు నిల్వ కుండా వేగవంత చర్యలు తీసుకుంటున్నట్లు నగర పాలక సంస్థ కమిషనర్ వెంకటేశ్వరరావు తెలిపారు. ఆదివారం నగరంలో గల మస్తాన్ దర్గా సెంటర్, పాత కూరగాయల మార్కెట్ ప్రాంతాల్లో పర్యటించారు. మెయిన్ రోడ్ల మీద వర్షపు నీరు నిల్వ ఉండకుండా కాలువలోకి పోయే విధంగా, మిషనరీ సహాయంతో అక్కడ ఉన్న ప్రధాన కాలువకు మరికొన్ని హోల్స్ వేస్తున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా నగర కమిషనర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కురిసిన వర్షానికి మస్తాన్ దర్గా సెంటర్ దగ్గర వర్షపు నీరు భారీగా నిలిచిపోయింద న్నారు. దీనివల్ల ప్రజలు అందరూ కూడా తీవ్ర ఇబ్బందులు పడటం తమ దృష్టికి వచ్చిందని, అందు వల్లనే నగరపాలక సంస్థ



ఇంజనీరింగ్ విభాగం, టౌన్ ప్లానింగ్ విభాగం శానిటేషన్ విభాగం వారితో సంయుక్తంగా ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. తాత్కాలిక పద్ధతుల అక్కడ కాలవల మీద ఆక్రమణలను ఆయా వ్యాపారస్తులకు ఇబ్బంది కలగకుండా కొంచెం తీసివేసి వర్షపు నీరు పోయడానికి మార్గాన్ని ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. త్వరలో నగరపాలక సంస్థ కౌన్సిల్ అనుమతి తీసుకొని ఆ ప్రాంతంలో గల అక్రమ కట్టడాలను తీసివేసి శాశ్వత ప్రాతుకున కాలువలను ఏర్పాటు చేయడం జరుగుతుందని కమిషనర్ నగర ప్రజలకు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కమిషనర్‌తో ఇంజనీరింగ్ విభాగం వారు టౌన్ ప్లానింగ్, పారిశుద్ధ్య విభాగ అధికార సిబ్బంది పాల్గొన్నారు.

## ఈనెల 27న జిల్లాస్థాయి చెకుముకి టెస్ట్

చీమకుర్తి, మేజర్‌న్యూస్: జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ సహకారంతో ఈనెల 27న జిల్లాస్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు చీమకుర్తిలోని సిపిఎస్ లో నిర్వహిస్తున్నట్లు జె.వి.వి జిల్లా గౌరవ అధ్యక్షులు డాక్టర్ బి.జవహర్ తెలియజేశారు. ఆదివారం చీమకుర్తిలోని యూ.టి.యఫ్ కార్యాలయంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు మండ్లా శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన జె.వి.వి.జిల్లా కమిటీ విస్తృతస్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక గత 34 సంవత్సరాలుగా విద్యార్థులలో సామాజిక స్పృహను, సైన్స్ పట్ల ఆసక్తిని, ప్రశ్నించే తత్వాన్ని పెంపొందింపచేసేందుకు చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జెవివి సీనియర్ నాయకులు వి. మాలకొండా రెడ్డి మాట్లాడుతూ శాస్త్ర-సాంకేతిక రంగాలలో వస్తున్న అభివృద్ధి సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకోవడానికి జనవిజ్ఞాన వేదిక ప్రచురిస్తున్న చెకుముకి విద్యార్థి సైన్స్ మాసపత్రిక కోసం రూ.300 చెల్లించి సంవత్సర చందా దారులుగా విద్యార్థులు చేరాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సి.హెచ్.జయప్రకాష్ మాట్లాడుతూ అక్టోబర్ 1 నిర్వహించిన మండల స్థాయి చెకుముకి సైన్స్ పరీక్షలలో ప్రభుత్వ, ప్రైవేటు విభాగాలలో మొదటి స్థానం సాధించిన విద్యార్థి బృందాలు 27న జరిగే జిల్లాస్థాయి చెకుముకి చెకుముకి సైన్స్ సంబరాలకు హాజరు కావాల్సిందిగా కోరారు.ఈ సందర్భంగా రెజ్లింగ్ క్రీడా విద్యార్థులకు క్రీడా దుస్తులు అందజేశారు. జెవివి జిల్లా కమిటీ సమావేశానికి చీమకుర్తి నాయకులు చలవాది రమేష్ ఆహ్వానం పలికగా బి. ఆంజనేయులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ జిల్లాకమిటీ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.కె. ఖాజా హుస్సేన్, బి. దేవ ప్రసాద్,బి.ఐజక్ బాబు, యస్.వి.రంగారెడ్డి, రమణారెడ్డి, అంజనేయ చౌదరి,ఎ.వీరారెడ్డి,మన్నం సుబ్బారావు, నాగేశ్వరరావు, పి.దేవదాసు,పి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

చీమకుర్తి, మేజర్‌న్యూస్: 21న పట్టణ పరిధిలోని పరిధిలోని చినరస్తారోడ్, మెయిన్ రోడ్ అంబేద్కర్ నగర్, ఎన్ఎస్పి కాలనీ, ఆర్టీసీ బస్టాండ్ సెంటర్, జవహర్ హాస్పిటల్ రామనగర్ తదితర ప్రాంతాలలో ఉదయం 7.00 గంటల నుండి 12.00 గంటల వరకు చీమకుర్తి పట్టణ పరిధిలో విద్యుత్ అంతరాయం కలుగును. కావున వినియోగదారులు గమనించి సహకరించ గలరని విద్యుత్ శాఖ ఇంజనీర్ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ విస్తృత తనిఖీలు

మద్దిపాడు, మేజర్‌న్యూస్ : రోడ్డు ప్రమాదాలను నివారించుటలో భాగంగా ఆదివారం సీతారాంపురం గ్రామ పరిధిలోని కొష్టాలు సెంటర్ వద్ద ఎస్సై బి.శివరామయ్య వారి సిబ్బందితో బ్రీత్ అనలైజర్



ద్వారా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు చేయడం జరిగింది. మందు తాగి ప్రయాణించే రైడర్స్‌ను ఆపి పరీక్షించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శివరామయ్య మాట్లాడుతూ వాహనదారులకు వారి జీవితం ఎంత విలువైయ్యిందో వివరించి, జాగ్రత్తలు, పలు సూచనలు చేశారు.

## పేకాట రాయుళ్ళు అరెస్ట్

మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని లింగం గుంట గ్రామంలో పేకాట ఆడుతున్న ప్రదేశంలో పోలీసు వారు ఆదివారం రైడ్ చేయడం జరిగింది. అలాగే పేకాట ఆడుతున్న ఆరుగురిని పట్టు కోవడం జరిగింది. రూ 5,570 రూపాయలు వారి వద్ద నుంచి సీజ్ చేశారు. ఈ సందర్భంగా



ఎస్సై బి. శివరామయ్య మాట్లాడుతూ మండలంలో ఎక్కడైనా గాని పేకాట, కోడిపందాలు ఇతర అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించినట్లయితే వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## నాగరాజు కుంటలో సిసి రోడ్ల ఏర్పాటుకు భూమి పూజ

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా కొనకనమిట్ల మండలం నాగరాజ కుంట గ్రామంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాలతో గ్రామ సర్పంచ్ కామసాని



వెంకట సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు సర్పంచ్ కామసాని వెంకటసుబ్బారెడ్డి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా 20లక్షల పైగా నిధులతో సిమెంట్ రోడ్లు ఏర్పాటు చేయనున్నట్లు సర్పంచి వెంకటసుబ్బారెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ దొడ్డి లింగారెడ్డి, వార్డు మెంబర్ ఏ వెంకటేశ్వర రెడ్డి, ఫీల్డ్ టెక్నికల్ అసిస్టెంట్ సిరాజ్, ఏపీవో ఇంజనీరింగ్ అసిస్టెంట్, గ్రామ పెద్దలు ఈదర అయ్యపురెడ్డి, మొండెద్దు చెంచిరెడ్డి పునుగోటి వెంకటేశ్వరరెడ్డి, కె మల్లికార్జునరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## చవటపాలెంలో పల్లె పండుగ

### రూ.15లక్షలతో సిసి రోడ్లకు ఎమ్మెల్యే బిఎన్ శంకుస్థాపన



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పల్లె పండుగ వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా ఆదివారం నాగులుప్పలపాడు మండలం చవటపాలెం గ్రామంలో రూ.15లక్షలతో ఏర్పాటు చేసిన సీసీ రోడ్లులకు సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బి.ఎన్.విజయ్ కుమార్ శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీ ముప్పవరపు వీరయ్య చౌదరి, మండల పార్టీ అధ్యక్షులు తెళ్ళ మనోజ్ కుమార్, క్లస్టర్ ఇంచార్జి కాకర్ల లక్ష్మి వరప్రసాద్, గ్రామ పార్టీ అధ్యక్షులు దొడ్డా సీతయ్య, దొడ్డా రాజ, డాల్ శ్రీను, జనసేన పార్టీ ఉపాధ్యక్షులు కొనిజేటి ధనుష్, మండల స్పెషల్ ఆఫీసర్ బేబీ రాణి, డిఇ కృష్ణ మోహన్, యంపిడిఓ నాగలక్ష్మి, మండల, గ్రామ టీడీపీ జనసేన నాయకులు, మహిళలు, కార్యకర్తలు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## క్విస్‌లో రాష్ట్రస్థాయి ఉపాధ్యాయుల శిక్షణ





ఒంగోలు, మేజర్‌న్యూస్:ఒంగోలులోని క్విస్ విద్యాసంస్థల్లో అఖిల భారతీయ రాష్ట్రీయ శైక్షిక్ మహాసంఘ్ ఆంధ్రప్రదేశ్ విభాగం వారి ఆధ్వర్యంలో ప్రాంత అభ్యాసవర్గ (స్టేట్ ఫ్యాకల్టీ ట్రైనింగ్) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రఅధ్యక్షుడు ప్రొఫెసర్ వైవి రామిరెడ్డి అధ్యక్షత వహించారు. గుంత లక్ష్మణ్ జీ జాతీయ జాయింట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, అఖిల్ భారతీయ రాష్ట్రీయ సౌక్షిక్ ముఖ్య వక్త విశిష్ట అతిథిగా చేశారు. క్విస్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఛైర్మన్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, ప్రొఫెసర్ ఎన్. కిషన్, దక్షిణ మధ్య భారత ప్రముఖ్, ఏబిఆర్ఎస్ఎం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ జీ. రంగనాథ్, రాష్ట్ర స్టడీ సర్కిల్ ఇంచార్జి ప్రొఫెసర్ రంజని, క్విస్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కిషోర్ బాబు ప్రారంభ సెషన్‌లో అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, ప్రధాన వక్త జీ.గుంత లక్ష్మణ్, డిగ్రీ కళాశాలలు ఇంజనీరింగ్ కళాశాలలు, ఇంటర్మీడియట్ కళాశాలలు, రాష్ట్ర, కేంద్రీయ విశ్వవిద్యాలయాలు, ఇతర ఉన్నత విద్యా సంస్థల నుండి దాదాపు 300 మంది ప్రతినిధులు రాష్ట్ర శిక్షణా శిబిరానికి హాజరయ్యారు.

## రొయ్య రైతుల నమ్మకమే పెట్టుబడిగా స్థాపించబడిన కంపెనీ సంధ్య ఆక్వా

### దామచర్ల సత్య



మేజర్‌న్యూస్: పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో సంధ్యా ఆక్వా ష్రిమ్ప్ ఫీడ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఏపీ మ్యారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రైతుల నమ్మకమే పెట్టుబడిగా స్థాపించబడిన సంధ్య ఆక్వా కంపెనీ దినదినాభివృద్ధి చెందుతోంది. రైతులకు నాణ్యమైన ఫీడ్ అందిస్తూ...రొయ్యల సాగులో కీలక పాత్ర పోషిస్తోంది. వ్యాపార రంగంలో మరింత వృద్ధి సాధించాలని దామచర్ల సత్య ఆకాంక్షించారు.

## నకిలీ పోలీస్ రసూల్ భాషను అరెస్టు చేయాలి

### దళిత నేత నీలం నాగేంద్రరావు ఆగ్రహం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : నకిలీ పోలీస్ చేతిలో అత్యాచారానికి గురైన దళిత బాలికతో లిట్మస్ టెస్ట్ పేరుతో మళ్లీ మళ్లీ ఫిర్యాదు రాయించి ఒంగోలు రూరల్ సిఐ శ్రీకాంత్ బాధితురాలని వేధిస్తున్నారని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ఒంగోలులోని తన కార్యాలయంలో నాగేంద్ర విలేకరులతో మాట్లాడారు.



సూర్య దినపత్రికకు
18వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
స్వర్గీయ శ్రీ మాగుంట సుబ్బరామరెడ్డి గారు
(పార్లమెంటు మాజీ సభ్యులు, ఒంగోలు)
అక్షర సత్యాలతో, అభ్యుదయ భావాలతో,
దినదిన ప్రవర్ధమానంగా అభివృద్ధివైపు
అడుగులు వేస్తున్న నిత్యాన్వేషి,
పేద, బడుగు, బలహీన వర్గాల గొంతుక
నేటిదినపత్రిక సూర్య
తెలుగు దినపత్రిక
18వ వార్షికోత్సవం సందర్భంగా
యాజమాన్యానికి, సిబ్బందికి,
జర్నలిస్టు మిత్రులకు
శుభాభినందనలు...
18th ANNIVERSARY
శ్రీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి
పార్లమెంటు సభ్యులు, ఒంగోలు
మాగుంట రాఘవ రెడ్డి
యువ పారిశ్రామికవేత్త
శ్రీ మాగుంట రాఘవరెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్

## అభివృద్ధి పనుల శంఖుస్థాపనలో ఎమ్మెల్యే బిఎన్



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టన పల్లె పండుగ వార్షికోత్సవాలు కార్యక్రమంలో భాగంగా ఆదివకం నాగులుప్పలపాడు మండలం నాగులుప్పలపాడు గ్రామంలో 30 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన సీసీ రోడ్డులకు సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బి.ఎన్.విజయ్ కుమార్ శంఖు స్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీ ముప్పవరపు వీరయ్య చౌదరి, మరెళ్ల శేషయ్య, మం డల పార్టీ అధ్యక్షులు తేళ్ళ మనోజ్ కుమార్, క్లస్టర్ ఇంచార్జి కాకర్ల లక్ష్మి వరప్రసాద్, మరెళ్ల కిరణ్, జనసేన పార్టీ ఉపాధ్యక్షులు కొనిజెటి ధనుష్, మండల స్పెషల్ ఆఫీసర్ బేబీ రాణి, డిఇ కృష్ణ మోహన్, ఎంపిడిఓ నాగల క్ష్మి, మండల, గ్రామ టీడీపీ, జనసేన నాయకులు, మహి ళలు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇజ్రాయిల్ ఫాసిస్టు విధానాన్ని విడనాడి ప్రపంచశాంతికి తోడ్పడాలి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ఇజ్రాయిల్ ఫాసిస్ట్, నిరంకుశ విధానం వల్ల చిన్న దేశాలు నేలమట్టమ వుతున్నాయని జనతాదళ్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు తాతా సాయిబాబు అన్నారు. ఆదివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడాది అక్టోబర్ నెలలో ప్రారంభమైన ఇజ్రాయిల్- పాలస్తీన దేశాల మధ్య జరుగుతున్న యుద్ధం వలన ఇప్పటివరకు 50వేల మంది చనిపోయార న్నారు. ఇజ్రా యిల్ దేశం అవలంబిస్తున్న ఫాసిస్ట్ విధానం వలన, నిరం కుశ విధానం వల్ల చిన్న చిన్న దేశాలు నేలమట్టం అవుతు న్నాయని ఆయన అన్నారు. ప్రపంచ దేశాల్లో భారతదేశం అగ్ర దేశంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో, భారత్,అమెరికా ను నిలదీసే సత్తా లేదని సాయిబాబా అభిప్రాయపడ్డారు. చిన్న చిన్న దేశాలు నేలమట్టం అవుతు న్నప్పటికీ భారతదేశం చూస్తూ చేతులు ఎత్తేయటమేమి టని ఆయన ప్రశ్నించారు. ప్రపంచ దేశాలు యుద్ధాలు ఆపాలని చూస్తుంటే, అమెరికా ఆయుధాలు సరఫరా చేస్తున్నదని సాయిబాబా విమర్శించారు. మానవ జాతిని చిన్నచిన్న దేశాలలో అంతం చేయడానికి అమెరికా తెర చాటు కుయుక్తులు పన్నుతున్నదని సాయిబాబా పేర్కొ న్నారు. ప్రపంచంలో శాంతి సౌఖ్యాలు విరా జిల్లుతూ ఉం డాలే తప్ప,పరస్పర యుద్ధాలు జరుగుతూ ఉంటే మానవజాతి అంతరించి పోతుందని సాయిబాబా అభిప్రాయపడ్డారు.

## జిల్లా అధ్యక్షుని ప్రమాణ స్వీకారానికి తరలిరండి: కోన రఘుపతి




బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమితులైన మాజీ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున ప్రమాణ స్వీకార కార్యక్రమం నేడు బాపట్ల పట్టణంలోని ఎంఎస్ఆర్ కల్యాణ మండపం నందు జరగనుంది, కావున ఈ కార్యక్రమానికి బాపట్ల మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు జడ్పటెసిలు,యంపిపిలు, సభ్యులు, పంచాయతీ వార్డు సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లో వివిధ హోదాల్లో ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని నాగార్జున ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు బాపట్ల నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, ఎస్సీ సెల్ లీడర్ తదితరులు పాల్గొన్నారు.

# మూడు పంచాయతీల్లో పల్లె పండుగ



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా మండలంలోని తూర్పు కంభంపాడు, వేంపాడు, భీమవరం గ్రామాల్లో రూ.36 లక్షల పనులకు ఆదివారం ఎంపీడీవో ఆర్ జనార్ధన్, గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, టిడిపి నాయకులు భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులను పంచాయతీలకు కేటాయించి అభివృద్ధి చేయడం హర్షించదగిన విషయమని అన్నారు. గ్రామ ప్రజలు నాయకులు సమన్వయంతో గ్రామాలను అభివృద్ధి చేసుకొని, ఎలాంటి సమస్యలు లేకుండా పనులు జరుపుకోవాలని కోరారు. మండలంలోని తూర్పు కంభంపాడులో రూ.9 లక్షలకు, భీమవరం పంచాయతీలో రూ.9 లక్షలకు, ముండ్లమూరు పంచాయతీకి మంజూరైన రూ.18 లక్షల పనులకు, రూ.9 లక్షలకు వేంపాడులో భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ ఎం వెంకటేశ్వర్లు, ఏపీవో కె నాగరాజు, ఏపిఎం హనుమంతరావు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, మండల టిడిపి పార్టీ అధ్యక్షులు కూరపాటి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు రత్తయ్య, మానం నాగేశ్వరరావు, చాగంటి హనుమంతరావు, చాగంటి మోహన్ రావు, చాగంటి రాంబాబు, హనుమంత రావు, మేదరమెట్ల కొండలరావు, గంగినేని శేషగిరిరావు, మేదరమెట్ల సుబ్బారావు, సోమేపల్లి సుబ్బారావు, బోడపాటి చిన్న వెంకటరావు, బోడపాటి పెద్ద వెంకటరావు, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరంలో 290 మందికి చికిత్సలు



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని గంగవరం హనుమంతురావు హైస్కూల్లో ఆదివారం జరిగిన ఉచిత మెగా వైద్య శిబిరంలో 290మందికి చికిత్సలు చేసి మందు పంపిణీ చేశారు. తానా వారి సహకారంతో సేవా సంకల్పం చారిటబుల్ ట్రస్ట్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో కిమ్స్ మల్టీ సూపర్ స్పెషాలిటీ గుంటూరు శంకర్ నేత్రాలయ హాస్పిటల్, హెచ్‌సిజి ఎంఎన్ఆర్ క్యాన్సర్ హాస్పిటల్ వైద్య బృందం వారి సౌజన్యంతో ఈ మెగా వైద్య శిబిరాన్ని గంగవరంలో హనుమంతు హైస్కూల్లో నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి సేవా సంకల్పం చారిటబుల్ ట్రస్ట్, మండల సొసైటీ చైర్మన్ శనగల. వెంకటరమణ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సంతనూతలపాడు మండల తహశీల్దార్ వేమూరి ఆదిలక్ష్మి, హనుమంతురావు హైస్కూల్ కరస్పాండెంట్ బొడ్డు హనుమంతరావులు పాల్గొన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీవారి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో ఐదుగురు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో సేవా సంకల్పం చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ పావులూరి నారాయణ స్వామి చౌదరి, పాదర్తి శ్రీనివాసరావు, సెక్రెటరీ చివుకుల రాంగోపాల్ అలియాస్ సుబ్బయ్య, జాయింట్ సెక్రెటరీ కంకణంపాటి వెంకటేశ్వర్లు, రెడ్ క్రాస్ సొసైటీ మండల వైస్ చైర్మన్ ఎస్.ధనలక్ష్మి, ట్రస్ట్ సభ్యులు ట్రస్ట్ కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# కలసి పని చేద్దాం అనుకున్నది సాధిద్దాం: చల్లా రామయ్య



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: కలసి పని చేద్దాం రండి జగనన్నను మళ్ళీ సీఎం చేద్దాం మాజీమంత్రి మేరుగు నాగార్జున నాయకత్వం లో అని పిలుపునిచ్చారు బాపట్ల జిల్లా వికలాంగుల అధ్యక్షుడు చల్ల రామయ్య.బాపట్ల జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద బాపట్ల జిల్లా వైయస్సార్సీపీ దివ్యాంగుల విభాగం అధ్యక్షులు చల్లా రామయ్య విలేఖరులతో మాట్లాడుతూ మాజీ మంత్రి మేరుగ నాగార్జున బాపట్ల జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం నేడు బాపట్ల ఎం.ఎస్.ఆర్ కళ్యాణ మండపంలో నిర్వహించటం జరుగుతుందని, బాపట్ల జిల్లా లో వున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల అధ్యక్షులు, మండల, పట్టణ నాయకులు, అన్ని నియోజకవర్గాల పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. బాపట్ల జిల్లా సాధకుడు, మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి, చీరాల వైసీపీ ఇన్ చార్జ్ కరణం వెంకటేష్ బాబు, వేమూరు ఇన్ చార్జ్ వరికూటి అశోక్ బాబు, రేపల్లె ఇన్ చార్జ్ ఈపూరు గణేష్, పర్చూరు ఇన్చార్జ్ యడం బాలాజీ, అద్దంకి ఇన్ చార్జ్ చిన్న హనిమి రెడ్డి ఆధ్వర్యంలో ఈ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీ పథకాలు సూపర్ సిక్స్ పథకాల అమలుకు బాపట్ల జిల్లా వైసీపీ అధ్యక్షులు మేరుగ నాగార్జున పిలుపు మేరకు ప్రజలతో కలిసి పోరాటాలు చేయటానికి మేనందరమూ సిద్ధంగా ఉన్నామని చల్లా రామయ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భోగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, యారం శేఖర్ బాబు, చల్లా కొండలు, దేవరకొండ యేసుపాదం తదితరులు పాల్గొన్నారు.

# పర్మిషన్ లేకుండా దీపావళి మందులు విక్రయిస్తే కఠిన చర్యలు



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: దీపావళి పండుగను పురస్కరించుకొని పర్మిషన్ లేకుండా బహిరంగ ప్రదేశాలలో మందు గుండు సామాగ్రిని అమ్మకాలు జరిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఒంగోలు రూరల్ సిఐ ఎన్.శ్రీకాంత్ బాబు హెచ్చరించారు. ఆదివారం ఒంగోలులోని తన కార్యాలయంలో మద్దిపాడు, సంతనూతలపాడు, నాగులప్పలపాడు పోలీస్ స్టేషన్ల పరిధిలోని తాత్కాలిగా, పర్మినెంట్ ఫైర్ క్రాకర్స్ విక్రయదారులతో సమావేశం నిర్వహించి అనంతరం మాట్లాడుతూ తాత్కాలిక దీపావళి టపాసులు అమ్మేవారికి తీసుకొనవలసిన జాగ్రతలు గురించి సూచించారు. తాత్కాలిక పాసులు అమ్మేవారు తప్పనిసరిగా లైసెన్స్ తీసుకోవాలన్నారు. అధికారులు సూచించిన ప్రదేశంలోనే తగు నిబంధనలు పాటించి విక్రయాలు జరపాలని, అలా కాకుండా పర్మిషన్ లేకుండా ఎవరైనా విక్రయాలు పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడునని, బాణసంచ విక్రయ ప్రదేశాలలో చిన్నపిల్లలు లేకుండా చూసుకోవాలని, వాటర్ డ్రమ్, బకెట్లు కూడా అంధుబాటులో ఉంచుకోవాలని, ఒకవేళ ఏమైనా ప్రమాదాలు సంభవించిన యెడల వాటిని నివారించడానికి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎవరైనా పర్మిషన్ తీసుకొనని యెడల ఈనెల 22వ తేదీ వరకు గడువు పొడిగించినందున తప్పనిసరిగా పర్మిషన్ తీసుకోవాలని తెలియపరిచినారు. అదేవిధంగా పర్మిషన్ రోజులు అయిపోయిన పిదప వారి దగ్గర ఉన్నటువంటి దీపావళి మతాబులను తప్పనిసరిగా పర్మిషన్ ఉన్న స్టోర్ లోనే ఉంచాలన్నారు. ఈ సమావేశంలో మద్దిపాడు, నాగులుప్పలపాడు, సంతనూతలపాడు మండలాలకు చెందిన తాత్కాలిక లైసెన్స్ దారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మద్దిపాడు ఎస్ఐ బి.శివరామయ్య, సంతనూతలపాడు ఎస్ఐ వి.అజయ్ బాబులు, పోలీసు స్టేషన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## అమర వీరుల వారోత్సవాలను విజయవంతం చేయండి

- జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రతీ ఏటా నిర్వహించే పోలీసు అమర వీరుల వారోత్సవాలు నేటి నుండి అట్టహాసంగా ప్రారంభంకానున్నాయని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ తెలిపారు. విధి నిర్వహణలో అమరులైన పోలీసుల సేవల ను కొనియాడుతూ ఈ వారోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రకాశం జిల్లా పోలీసుశాఖ సిద్ధమయ్యింది. నేటి నుండి 31 వరకు జిల్లావ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్ల పరిధుల్లో ఈ వారోత్సవాలు నిర్వహించనున్నారు. విధి నిర్వహణలో అసువులు బాసిన అమర పోలీసుల్ని గుర్తు చేసుకోవడంతో పాటు సమాజంలో పోలీసుల కీలకమైన పాత్ర, విధులు, త్యాగాలు గురించి ప్రజల్లో అవగాహన తీసుకురావడమే ముఖ్య ఉద్దేశ్యంగా ఈ వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది ఎస్పీ గారు తెలిపారు. 1959వ సంవత్సరం, అక్టోబర్ 21వ తేదీన దేశ భద్రత కోసం పదిమంది సీఆర్‌పీఎఫ్ జవాన్‌లు భారత్, చైనా సరిహద్దుల్లో ఉన్న లడక్ లోని ఆక్సాయ్‌చిన్ వద్ద విధులు నిర్వహిస్తూ ఉండగా భారీ సంఖ్యలో చైనా సైని కులు భారత్ సరిహద్దుల్లోకి చొరబడి ఒక్కసారిగా మన సీఆర్‌పీఎఫ్ జవాన్‌లపై విరుచుకు పడ్డారు. సంఖ్యా బలం తక్కువుగా ఉన్న ప్పటికీ భారత్ జవాన్‌లు ఆత్మస్థైర్యంతో చైనా సైనికులను ఎదురిస్తూ, చివరి రక్తం బొట్టు వరకు పోరాడారు. దేశం కోసం అసువులు బాశారు. ఈ ఘటన పురస్కరించుకుని ప్రతీ ఏటా అక్టోబర్ 21వ తేదీ పోలీసుల అమరవీరుల సంస్మరణ దినంగా పాటిస్తున్నామని వివరించారు.

### జనవాసాల మధ్య మద్యం దుకాణంపై

## మహిళలు ఆగ్రహం



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: పట్టణంలోని పెద్ద బజార్ నందు పిచ్చయ్య హోటల్ సమీపంలో ఎస్.రామ కృష్ణారావు అనే వ్యక్తికి చెందిన రేకులు షెడ్డును సంతనూతలపాడుకు నూతనంగా షాప్ నెంబర్ 47కు అద్దెకు ఇవ్వడం పై స్థానిక మహిళలు ప్రజలు ఆదివారం మధ్యాహ్నం ఆయా బజార్ నందు నిరసన ధర్నా నిర్వహించారు. ఈ ప్రాంతంలో సాయిబాబా సత్సంగ కేంద్రం సీతా రామస్వామి ఆలయం, నాగారపమ్మ ఆలయం, అదేవిధంగా గ్రంధాలయం, విద్యార్థిని విద్యార్థులు ట్యూషన్ సెంటర్ కలవని వారు పేర్కొన్నారు. ముఖ్యంగా గృహ నివాసాలు ఆలయాల ప్రాంగణంలో మద్యం దుకాణాన్ని పెట్టవద్దు అంటూ వారు నినాదాలు నిరసనలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో శిఖాకొల్లి ఉమా శంకర్, మల్లేశ్వరరావు, సురేష్ కుమార్, శ్రీనివాసరావు, గిరి, సాయి రంజిత్, సాయి సుబోధ కేశవరావు, చలువాది దాయి, పి.సతీష్ కుమార్, కొండలరావు ఫణి కుమార్ పాల్గొన్నారు.